జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం | 05 | జూలై | 2025 | పేజీలు: 10

## సోలార్ ప్యానెల్ ఫ్రేమ్ ప్లాంట్‌ను
## ప్రారంభించిన కేంద్ర మంత్రి




2

## శాఖంబరి దేవిగా ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు
### మినీ జాతరను తలపించిన ఆలయ ప్రాంగణం



సికింద్రాబాద్ / కంటోన్మెంట్,జూలై 4 (ప్రజా జ్యోతి): సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి ఆలయంలో శుక్రవారం మిని జాతరను తలపించింది. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి పోటెత్తారు. కొంత మంది భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించగా మరికొంత మంది అమ్మవారికి ఓడి బియ్యం ..మిగతా 2లో

## దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తాం
### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
### దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు




చేవెళ్ల జూలై 04(ప్రజా జ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఆయన విగ్రహానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..భూమి, భుక్తి ..మిగతా 2లో



## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు
# పేదింటి ఆడబిడ్డలకు వరం

### రాజేంద్రనగర్‌లో 501 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి): కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటివని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 501 కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను శుక్రవారం రాజేంద్రనగర్ తహసీల్దారు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో పేదల కొరకు ..మిగతా 2లో

## తెల్లవారి గుండెల్లో నిద్రపోయిన వ్యక్తి
# అల్లూరి సీతారామరాజు
### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, జులై 04 (ప్రజా జ్యోతి) : తెల్లవారి గుండెల్లో నిద్రపోయి వారి సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే సుబ్బరాజు కెపిహెచ్బి రోడ్ నెంబర్ ఒకటి నందు అల్లూరి సీతారామరాజు ..మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
### మాజీ మంత్రి ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి
### బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి నేత విద్యాసాగర్



చేవెళ్ల జూలై 04(ప్రజా జ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ గ్రామానికి చెందిన బిజెపి వార్డు అధ్యక్షులు విద్యాసాగర్ చేవెళ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ..మిగతా 2లో

## సోలార్ ప్యానెల్ ఫ్రేమ్ ప్లాంట్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి

**హైదరాబాద్, జూలై 04 (ప్రజా జ్యోతి):** దేశంలో అతిపెద్ద అధునాతన అల్యూమినియం సోలార్ ఫ్రేమ్ తయారీ ప్లాంట్‌ను గుజరాత్ లోని రాజ్‌కోట్‌లోని చిబ్డా గ్రామంలో కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్, సీనియర్ ప్రభుత్వ అధికారులు, హెచ్ అండ్ హెచ్ అల్యూమినియం ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించినట్లు హెచ్ అండ్ హెచ్ అల్యూమినియం ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు ఉత్తమ్ పటేల్, విజయ్ కనేరియా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యేటా 24 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ దేశంలో 6 గిగావాట్ల సౌర విద్యుత్తు సంస్థాపనకు మద్దతు ఇస్తుందన్నారు.

## తెల్లవారి గుండెల్లో నిద్రపోయిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు

మొదటి పేజీ తరువాయి...

స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వెన్నులో వణుకు పుట్టించిన మహా యోధుడు, మన్యం ప్రజల ఆరాధ్య దైవం అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని నేటి యువతరం అందరికీ తెలిసేలా పెద్దలు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, సీనియర్ నాయకులు శ్యామలరాజు, కిరణ్ వర్మ, భీమరాజు, ప్రభాకర్ గౌడ్, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శాఖంబరి దేవిగా ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు



మొదటి పేజీ తరువాయి...

సమర్పించారు. వీరితో పాటు సాధరణ భక్తులు అధికంగా దర్శనానికి తరలి వచ్చారు. జాతర సమీస్తుండటంతో దేవాలయానికి భక్తుల తాకిడి అధికమైంది. ఆషాడం ప్రారంభం నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు, అమ్మవారికి ఓడి బియ్యం సమర్పిస్తున్నారు. ఆయల పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

**శాఖంబరీ అలంకరణతో ఉజ్జయినీ మహాకాళి అమ్మవారు**

శుక్రవారం నాడు ఉజ్జయినీ మహాకాళి అమ్మవారు శాఖంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాన్ని, అమ్మవారి మూల మూర్తిని 2500 కిలోల వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శాఖంబరీదేవిగా ఉన్న మహాకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను

# కొనసాగిస్తాం

మొదటి పేజీ తరువాయి...

విముక్తి కోసం పోరాడిన మహనీయుడు కొమురయ్య అని కొనియాడారు. దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

**నేటి యువతకు దొడ్డి కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకం**
**- డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి**

నేటి యువత దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. నిరంకుశత్వానికి ఎదురొడి పోరాడిన యోధులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.

**దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి**
**- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

దొడ్డి కొమురయ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. నిజం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.





ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఆగి రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్,కుంచం శ్రీనివాస్, డాక్టర్ వైభవ్ రెడ్డి, కురువ సంఘం అధ్యక్షుడు కసిరే వెంకటేష్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గుత్తి మల్లేష్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, దండు సత్యం, ఎర్ర మల్లేష్, బుర్ల సాయినాథ్, తిరుమల కుమార్, కందాడ మల్లేష్, వెంకటేష్, గూడెపు, ప్రవీణ్, రాఘవేందర్ మహేందర్, వీరయ్య, గాంధీ, పెద్దోళ్ల దయాకర్, ఎగిరే రాములు, శర్వలింగం, చీర శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ, మద్దెల శ్రీనివాస్, మల్లేష్, పైండ్ల మధుసూదన్ రెడ్డి, యాదయ్య రమేష్ బర్ల కృష్ణ, మహేష్, మాణిక్యం, కేసారం రమేష్, శ్రీపాల్, కరికె సత్యం, శంకర్ మహేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు

## పేదింటి ఆడబిడ్డలకు వరం

మొదటి పేజీ తరువాయి...

అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ₹500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి నేరుగా పేదలకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలు తీసుకొచ్చి పేదవారికి అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రాయిషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం పథకాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి ఇవ్వడం జరిగింది అన్నారు. పేదవారు తమ కూతురు పెళ్లిలు చేయాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గమనించి వారి పెళ్లిలకు ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ఉద్దేశంతోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకువచ్చి వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతో తోడ్పాటు



కల్పించిందన్నారు. ఇంకా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు రానివారు నిరాశపడుద్దని విడతలవారీగా వాటిని అధికారులు పరిశీలించి అందించడం జరుగుతుందన్నారు.

ఈ కకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మొదటి పేజీ తరువాయి...

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యాసాగర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కోసం రాష్ట్ర ప్రయోజనాల కోసం పుట్టిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని తెలంగాణకు కేసిఆర్ శ్రీరామరక్ష అని వారి వల్లే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పెద్దోళ్ల సుదర్శన్, వార్డు సభ్యులు మల్లేష్ సీనియర్ నాయకులు నర్సింలు యువ నాయకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద యువతకు ఆదర్శం



**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**వర్ధంతి సందర్భంగా వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే**

చేవెళ్ల జూలై 04(ప్రజా జ్యోతి): స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం స్వామి వివేకానందుని వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వివేకానందుడు యువతకు స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. రామకృష్ణ మిషన్ సంస్థను ప్రారంభించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తాను కలలు గన్న నవీన భారతం రూపొందాలంటే ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర తుల్యమైన మేధస్సు కలిగిన యువత 100 మంది లభిస్తే చాలునని యువతకు పిలుపునిచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని, వారు చూపిన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గుత్తి మల్లేష్, సుని గంటి సాయికుమార్, గాంధీ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి నివాళ్ళు అర్పిస్తున్న జంపన ప్రతాప్ .**



సికింద్రాబాద్/కంటోన్మెంట్.జులై .4 (ప్రజా జ్యోతి ):సాయుధపోరాటం ద్వారానే దేశానికి స్వాతంత్రం సిద్ధిస్తుందని నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యాన్నే గడగడలాడించి దేశం కోసం ప్రాణాలను అర్పించిన ధీరుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆదర్శప్రాయుడని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు .బోయినపల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ వద్ద వివేకానంద వేల్ఫేయార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅథిగా పాల్గున్న జంపన ప్రతాప్ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అల్లూరి లాంటి మహనీయుడు మన తెలుగు రాష్ట్రంలో జన్మించడం గర్వకారణమని అన్నారు. అణగారిన వర్గాలు, గిరిజనుల సంక్షేమానికి ఆయన చేసిన పోరాటం మరవలేనిదని అన్నారు, దేశ స్వాతంత్రం కోసం 27 యేండ్ల వయస్సులోనే ప్రాణాలు అర్పించాడని అన్నారు. నేటి యువత అల్లూరి ఆశయాలను కొనసాగిస్తూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని కోరారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్. బిస్కెట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది భాస్కర్ రెడ్డి . సెక్రటరీ శశిరాజ్ యాదవ్. మల్లేష్ యాదవ్. దాదా రావు . గద్దం సామ్యూల్ . కృష్ణ. మహవీర్ చంద. ముత్యాలు. వరప్రసాద్. బండి శ్రీను. యాదగిరి. సాయిబాబాయదవ్. నర్సింగ్ రాజు. సురేష్. తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు విలేకరులు

**పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి.**



మేడిపల్లి .జులై .4 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాంటి వారు పత్రిక విలేకరులని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆవరణలో కమిటీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సన్మానించడం జరిగింది... ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రజలకు మంచి వార్తలను అందించే విధంగా విలేకరులు పనిచేయాలని తమ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా వారి మన్ననలు పొందాలని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... మేడిపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు వి. సూర్యనారాయణ రెడ్డి ,మాజీ అధ్యక్షుడు కల్మూరి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్ , కోశాధికారి మరాటి మల్లేష్

ఉపాధ్యక్షులు సైరెడ్డి సాగర్ రెడ్డి ,చింత రమేష్, కోఆర్డినేటర్ రావు నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు, నీరుడు అంజన్ కుమార్, దాసరి దయాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బుషా గణేష్ ,భాస్కర చారీ ,శేరి కరుణాకర్ రెడ్డి ,మరాటి మత్స్యగిరి,జక్కు భగీరథరెడ్డి,జంగా నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జీవన జ్యోతి దొడ్డి కొమురయ్య చిరస్మరణీయుడు



తిరుమలగిరి జులై 4 (ప్రజాజ్యోతి) తొలి తెలంగాణ అమరవీరుడు,పోరాటయోదుల ఆశాజ్యోతి దొడ్డి కొమురయ్య చిరస్మరణీయుడని ఓల్డ్ బోయినపల్లి119వ డివిజన్ బిజెపి నాయకులు ఎనుగు తిరుపతి అన్నారు.శుక్రవారం స్థానిక ఆంజనేయ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆనాటి రజాకార్లపై,వారి తొత్తు ఖాసీం రజ్వీ,బూర్జువా వ్యవస్థపై అలుపెరుగనిపోరాటం చేసిన మహనీయుడు అని అన్నారు.నిజాం నియంతృత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి వెట్టి చాకిరిని పారద్రోలేందుకు వారికి ఎదురొడ్డి పోరాడాడని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటానికి బాటలు వేసిన ఆయన తెలంగాణ ప్రాంత ప్రజలను చైతన్య పరిచిన నాయకుడు అని,తెలంగాణలోని ప్రతి ఒక్కరు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన బాటలో తమ హక్కుల సాధనకై అలుపెరుగని పోరాటాలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్,రమేష్,హర్షిత్ సింగ్,చిన్న,అంజయ్యనగర్ కురుమ సంఘం అధ్యక్షులు దయ్యాల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్‌లో పేలిన సెల్ ఫోన్

**బైక్ పై వెళ్తున్న యువకుడి ప్యాంటు జేబులో పేలిన సెల్ ఫోన్**

**యువకుడికి తీవ్రగాయాలు ఆస్పత్రికి తరలింపు**





రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి) బైకుపై వెళ్తున్న యువకుడి ప్యాంటు జేబులో ఉన్న సెల్ ఫోన్ పేలి తీవ్ర గాయాలైన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే శ్రీనివాస అనే యువకుడు వివో ఫోన్ వాడుతున్నాడు బైక్ పై వెళుతుండగా అత్తాపూర్ పరిసర ప్రాంతాల్లోకి రాగానే ఫోన్ బాగా వేడిగా అనిపించడంతో వెంటనే బైకును రోడ్డు పక్కన ఆపిన శ్రీనివాస్, అంతలోనే పాయింట్ జేబులో ఉన్న సెల్ ఫోన్ ఒక్కసారిగా పేలిపోయింది. జేబులోనుండి ఒక్కసారిగా మంటలు రావడంతో వెంటనే జేబులో నుంచి సెల్ ఫోను బయటకు తీశాడు, ఈ ఘటనలో అతడి తొడ భాగం లో తీవ్రంగా గాయాలయ్యాయి, వెంటనే స్థానికులు గాయపడ్డ శ్రీనివాసును సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేర్పించారు. వెంటనే అప్రమత్తం రావడం వల్ల పెను ప్రమాదం తప్పిందని వైద్యులు తెలిపారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి కృషి

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజా సమస్యలపై భవాని కాలనీలలో జిహెచ్ఎంసి అధికారులతో పర్యటించిన కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి**



రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి) ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా సమస్యలపై రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ లోని భవాని కాలనీలలో శుక్రవారం జిహెచ్ఎంసి, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులతో పర్యటించి, ప్రజా సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు డ్యామేజ్ కావడం వల్ల పెద్ద సమస్యగా మారదు అన్నారు. ఇప్పటికైనా అధికారులు కాలనీలో పర్యటించి ప్రజలకు సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని కోల్పోతున్నారు అన్నారు. ఇప్పటికైనా త్వరితగతిన సమస్యను పరిష్కరించాలన్నారు. కొన్ని కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు జిహెచ్ఎంసి అధికారులు ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే మంజూరు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. డివిజన్ పదితో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యతల్లో పాలు లేకుండా నన్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు కొరవడితే సహించేది లేదన్నారు. డివిజన్ పరిధిలో త్వరతగతిన దశల వారీగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



డివిజన్లో ఎక్కడ సమస్యలు న్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, సాదిక్ అలీ,మైలార్దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాండు యాదవ్, నాయకులు నరోత్తం రెడ్డి, చక్రధర్, లక్ష్మణ్, రూపేష్, సత్యనారాయణ, బాలరాజ్, సురేష్ ముదిరాజ్, రఘు,చంద్రకాంత్, నాగరాజు, హరికృష్ణ, సుగుణ, చంద్, లక్ష్మణ్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బి స్టేడియంలో పార్టీ బహిరంగ సభకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**వి జగదీశ్వర్ గౌడ్**



శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి): ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్. నాయకత్వంలో వివేకానంద నగర్ డివిజన్ నుండి కార్పొరేటర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బాషిపాక నాగమణి యాదగిరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు డబ్బు చప్పులతో ఊరేగింపుగా హాజరయ్యారు.పార్టీ పట్ల నిబద్ధతతో, నాయకత్వం పట్ల విశ్వాసంతో కార్యకర్తలు ఉద్వేగంతో పాల్గొనడం గర్వకారణమని నాగమణి యాదగిరి తెలిపారు. తరలి వెళ్లిన వారిలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి సీనియర్ నాయకులు కుమార్ యాదవ్ గారు కోమ్మ గళ్ళ మోజస్ దోరపల్లి పరుశురాములు నాగుల మల్లేష్, బొల్లం యాకయ్య,వెంకటేష్ గారు ప్రశాంత్,యాదగిరి,చిలుక శాంతమ్మ, ఉప్పుల అంజమ్మ, అపర్ణ, ఉష,కాంగ్రెస్ కార్య కర్తలు నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎన్ ఎస యు ఐ నాయకులు, కార్యకర్తలు సేవాదళ్ నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్ళటం జరిగింది.

## బాలానగర్ నుండి ఎల్.బి.స్టేడియంకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ నేతలు




బాలానగర్, జూలై 04 (ప్రజా జ్యోతి) : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఎల్.బి.స్టేడియం లో జరుగుతున్న జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బాలానగర్ నుండి తరలి వెళ్లారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, సీనియర్ నేతలు పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, భరత్, బండిగా నరసింహ, మందాడి విజయ కుమారి, మట్టే ప్రసన్న కుమార్, జెల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్న రవీందర్ యాదవ్

**భారాస విజయం సాధించాలని అమ్మవారికి మొక్కులు**

**కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగం ఆగం**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం**




శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి): విజయవాడ కనుక దుర్గమ్మను భారాస రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి యువ నేత రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు.ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనుక దుర్గమ్మను మొక్కున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రాన్ని దోచుకోవడంలో ఉన్న ఆసక్తి అభివృద్ధి చేయడంలో లేదన్నారు. సీఎంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్నింట్లో అగ్రపథంలో నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమే కాకుండా అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా నాడు కేటీఆర్ హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టారన్నారు. దాన్ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాపాడటంలో విఫలం అయ్యిందన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా రూపు రేఖలు మార్చిన కేటీఆర్ ను కుట్ర పూరితంగా ఇబ్బందులు పెట్టేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పేద ప్రజల కోసం వంగవీటి రంగా చేసిన సేవలు మరువలేనివి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



కూకట్ పల్లి, జూలై 04 (ప్రజా జ్యోతి) :పేద ప్రజల కోసం మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి రంగా చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రంగా గారి 78వ జయంతిని పురస్కరించుకుని కేపీహెచ్బీ కాలనీ బస్టాండ్ లో ఉన్న రంగా విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఆయన అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ యోధుడు, దళితుల, గిరిజనుల, మైనారిటీల హక్కుల కోసం పోరాడిన ప్రజానాయకుడు వంగవీటి మోహన రంగ అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గాలి బాలాజీ, గంధం కరుణాకర్ నాయుడు, యువ నాయకుడు శివ చౌదరి, కాపు సంఘ ప్రెసిడెంట్ భరత్, రంగమోహన్, వెంకట నాగేశ్వరరావు, పున్నారావు , రాజా, గంధం రాజు, కొల్లి సత్యనారాయణ, కిలారి బాబు, పి ఆర్ నాయుడు, నల్లినికాంత్, అట్లూరు దీపక్, పృథ్వి, గంధం సోదరులు, ఇతర పెద్దలు, రంగా గారి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మైలార్దేవుపల్లిలో జెండా ఊపి ర్యాలీగా బయలుదేరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ నుండి వేల సంఖ్యలో చలో ఎల్బీ స్టేడియం బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు**



**రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి)** దేశంలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని రాజేంద్రనగరంలో ప్రకాష్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సభ సందర్భంగా టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ, మండలం, రాజేంద్ర నగర్ సర్కిల్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి మున్సిపాలిటీ, మణికొండ మున్సిపాలిటీల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా మైలార్దేవుపల్లి లోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

సందర్భంగా మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని రూపుమాపే విధంగా భారతీయ జనతా పార్టీ కుట్రలు పన్నుతోందని ఇందులో భాగంగానే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరిగిందని అన్నారు. రాజ్యాంగంపై జరుగుతున్న కుట్రను ముక్తకంఠంతో నిలదీసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారాధ్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారని,రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కేంద్రంలో బీజేపీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా ప్రజలు బలపరచాలని అన్నారు. దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరిచి దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ సుష్మా రెడ్డి, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, నాయకులు సురేష్ గౌడ్, సంజయ్ యాదవ్, కోటేశ్వర్ గౌడ్, సరికొండ వెంకటేష్, ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, చెన్నం అశోక్, జహంగీర్ ఖాన్, ఆయిల్ కుమార్, అజయ్, ప్రభాకర్, తాజ్ బాబా, మెరుగు సురేష్, సతీష్, నరేష్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, శేఖర్, ప్రవీణ్, విట్టల్ నాథ్ గౌడ్, బాలరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికులకి అన్యాయం జరిగితే సహించేది లేదు

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**




**కూకట్ పల్లి, జూలై 04 (ప్రజా జ్యోతి) :** ఏక్కడ ఏ కార్మికునికి అన్యాయం జరిగిన సహించేది లేదని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "స్నేనేత్ ఎంటర్ ప్రైజెస్ కంపెనీ" లో జితేంద్ర కుమార్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల స్నేనేత్ ఎంటర్ ప్రైజెస్ లో పనిచేస్తున్న జితేంద్రకుమార్ మానేయడం జరిగింది. జితేంద్ర కుమార్ అనే కార్మికుడికి ఈ సంవత్సరం ఏప్రిల్ నెల వేతనం రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా జితేంద్ర కుమార్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు జితేంద్ర కుమార్ కు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "స్నేనేత్ ఎంటర్ ప్రైజ్స్ కంపెనీ" వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి జితేంద్ర కుమార్ కి రావలసిన ఏప్రిల్ నెల వేత్తనం ఇప్పించాడు. కార్మికుడు జితేంద్ర కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం



**పరిగి, జూలై 04 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ 2001-02 వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం 105116 రూపాయల ఆర్థిక విరాళం అందజేశారు. పాఠశాలలో వివిధ అవసరాల నిమిత్తం రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, పూర్వ విద్యార్థులు పాఠశాలకు విరాళం అందించడం ఆనందదాయకం అని సమితి, ప్రబంధకారిణి ప్రధానాచార్యులు మల్లేష్ అన్నారు. విరేశం, జోషి శ్రీకాంత్, నవీన్ కుమార్, శివకుమార్, గోవర్ధన్, శ్రీకాంత్ లు చెక్కును పాఠశాల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సత్యనారాయణ , కార్యదర్శి వెంకటేశం, మారుతి కిరణ్ బునేటి, భీంసేన్ రావు, బ్రహ్మయ్య, వెంకటరాములు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# పర్యావరణం పరిరక్షణకు అందరం కృషి చేద్దాం

**బాలల మాసపత్రిక మొలక స్పెషల్ కరస్పాండెంట్ కేవీఎం వెంకట్**



**పరిగి, జూలై 04 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల (బాలుర) పాఠశాలలో విద్యార్థులకు బాల్యం అందమైన జీవితం అనే అంశంపై బాలల మాసపత్రిక స్పెషల్ కరస్పాండెంట్ కేవీఎం వెంకట్ అవగాహన కల్పించారు. పర్యావరణం పరిరక్షణ అనే అంశంపై బాలలకు మొలక దశ నుండే అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించి స్వామి వివేకానందుని యొక్క జీవిత సందేశాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని నేటి యువకులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారనటని,

బలమే జీవనం బలహీనతే మరణం కావున జీవితంలో కష్ట సుఖాలలో స్థితప్రజ్ఞ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లాకు చెందిన డాక్టర్ వనజీవి రామయ్య ను స్పూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. నో బొకే ఓన్లీ ఓన్లీ మొక్క లేదా బుక్కు ఇచ్చే సంప్రదాయాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యుల జన్మదిన సందర్భంగా మొక్కలను నాటించి వారికి ప్రజెంటేషన్ చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు జీవనాధారం అని ప్రతి వ్యక్తి సంవత్సరానికి 5 చెట్టు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్ శాలిని, ఏటీపీ ప్రభ, ఉపాధ్యాయులు రాజీవ్, శ్రీనివాస్, శంకర్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అధ్యక్షుల సమ్మేళన సభకు భారీ ఎత్తున బయలుదేరిన కుత్బులాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 4(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తా లోని ఫంక్షన్ హాల్ నుండి భారీ ఎత్తున ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం లో నిర్వహిస్తున్న సంవిధాన్ సభకు బయలుదేరిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి మరియు లిటీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు.

## పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాలను ఎంచుకోవాలి

**హెచ్ఎం పాండురంగారెడ్డి**

**రిటైర్డ్ ప్రొఫెసర్ తోటిరెడ్డి నర్సిరెడ్డిచే డైరీల పంపిణీ**

**సాంస్కృతిక ప్రదర్శనలతో కొత్త విద్యార్థులకు స్వాగతం**




**యాచారం, జులై 4 (ప్రజాజ్యోతి):** విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ప్రణాళిక బద్ధంగా చదువుకోవడం వల్ల ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు సులభ సాధ్యమవుతుందని హెచ్ఎం పాండురంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుణగల్ జెడ్పి హైస్కూల్లో హెచ్ఎం పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ తోటిరెడ్డి నర్సిరెడ్డి దంపతులు పాఠశాల డైరీలను పంపిణీ చేశారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నతంగా విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని హెచ్ఎం కోరారు. అనంతరం నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు స్వాగతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చదువుల పట్ల దృష్టి సారిస్తూనే అన్ని రంగాల్లో రాణించేలా ముందుండాలని నర్సిరెడ్డి కోరారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. సాంస్కృతిక ప్రదర్శనల నైపుణ్యాలు అత్యద్భుతమని ప్రశంసించారు. కార్యక్రమంలో టీచర్లు జగన్మోహన్ రెడ్డి ఇతర టీచర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో మాల్ బస్టాండ్ పరిశీలన

**బస్టాండ్ ను పరిశీలించిన డిపో మేనేజర్ వెంకట నరసప్ప**

**బస్టాండ్ ను అందుబాటులోకి తెచ్చేలా సన్నాహాలు**

**డిపో మేనేజర్ ను సన్మానించిన స్థానిక నాయకులు**



**యాచారం, జులై 04 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాలతో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ త్వరలోనే ఉపయోగంలోకి రానుంది. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మాల్ బస్టాండ్ లో డిపో మేనేజర్ వెంకట నరసప్ప శుక్రవారం పరిశీలించారు. త్వరలోనే బస్టాండ్ లో మెరుగైన వసతుల్ని కల్పించి బస్టాండ్ అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు బస్టాండ్ అందుబాటులో లేకపోవడంతో చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇక బస్టాండ్ సేవలు వినియోగంలోకి రావడంతో మళ్లీ ఆ సమస్యలు దరిచేరవన్నారు. బస్టాండ్ వినియోగంలోకి తెచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మాల్ నైట్ హాల్ట్ బస్సు ఉదయం 5 గంటలకు ప్రారంభిస్తామని చెప్పారు. బస్టాండ్ వినియోగంలోకి తేవడంతో పాటు ఉదయం నైట్ హాల్ట్ బస్సు ప్రారంభిస్తామని చెప్పడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. డిపో మేనేజర్ స్థానిక నాయకులు, ప్రజలు సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ ఆర్టీసీ అధికారులు ఇతరులు ఉన్నారు.

## పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే

# మున్సిపాలిటీ పరిశుభ్రం

**బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు, మున్సిపల్ సిబ్బందికి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉచిత ఆరోగ్య శిబిరం**

**530 మంది పారిశుద్ధ్య, మున్సిపల్ సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ**



**రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి)** పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ పరిశుభ్రం ఉంటుందని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. వందరోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న 530 మంది పారిశుధ్య కార్మికులకు,వాటర్మన్స్, మున్సిపల్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటుచేసి రక్త పరీక్షలు, బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు, గుండె పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు.

ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర దగ్గర ఉండి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ తెల్లవారుజాము నుంచి మున్సిపాలిటీలో దుమ్ము ధూళి డ్రైనేజీ శుభ్రత లాంటి పనులు చేస్తూ పారిశుధ్యం పై నిరంతరం పనిచేస్తూ ఉంటారన్నారు వారి ఆరోగ్యం బాగుంటేనే మున్సిపాలిటీ కూడా అందంగా ఉంటుందన్నారు. ఎల్లప్పుడు వారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకొని మీ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ తమ ఉత్తమ సేవలను అందించాలన్నారు. దానిలో భాగంగానే వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా పంపిణీ చేశామన్నారు. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు డ్రై డే, ఫ్రైడే కార్యక్రమం రోజు పారిశుద్ధ్య నిర్వహణ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, ఆర్వో శివకుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, సానిటరీ సిబ్బంది, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## పెండింగ్ లో ఉన్న 5000 వేల కోట్లస్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి

**కూకట్ పల్లి ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల కి సొంత భవనాన్ని నిర్మించాలి**

**యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ.**




**కూకట్ పల్లి, జులై 04 (ప్రజా జ్యోతి)** :పెండింగ్ లో ఉన్న 7200 కోట్లస్కాలర్ షిప్ రియంబర్స్ మెంట్ ని వెంటనే విడుదల చేయాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చుల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా యుఎస్ ఎఫ్ ఐ మేడ్చుల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మాట్లడుతూ కూకట్ పల్లి మండలం లోని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల ముందు నిరసన తెలియజేశారు. రాష్ట్రంలో గత 10 యేండ్ల నుండి ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ 7200 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం విడుదల చేయాలని, వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం మరింత కేంద్రీకరణ పెట్టాలని అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు లక్షల రూపాయల పెంచుతున్నారని వాటిని ప్రభుత్వం నియంత్రించేందుకు చట్టం చేయాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం వల్ల పేద, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. లేని పక్షంలో విద్యార్థుల అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అదే విధంగా కూకట్ పల్లి జూనియర్, డిగ్రీ కళాశాలకి సొంత భవనం నిర్మించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, గణేష్, సాయి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమలో కార్మికులు దుర్మరణం చెందిన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రయ్య**

**శంషాబాద్ లోని సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశం**

**పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**









**రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి)** సిగాచి పరిశ్రమలో కార్మికులు దుర్మరణం చెందిన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

సిగాచి పరిశ్రమలలో జరిగిన ప్రమాదంలో 39 మంది కార్మికులు దుర్మరణం చెందడం యావత్ తెలంగాణ సమాజాన్ని దిగ్భ్రాంతి కలిగించిందని అన్నారు. శిగాచి పరిశ్రమ భవనం పురాతనమైనది అని ప్రమాదం లో పూర్తిగా నేలమట్టం కావడం వల్ల ప్రాణనాష్టం ఎక్కువ జరిగిందని ఆయన వాపోయారు. పాతబడిన యంత్రాలను వాడటం శిథిలావస్థకు చేరిన భవనాలలో కంపెనీని నడపడం కార్మికుల ప్రాణాలతో చెలగాటమని ఆయన మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్ని మండల కేంద్రాలలో ర్యాలీలు సభలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో యావత్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక లోకానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, జిల్లా కార్యదర్శులు చందు యాదవ్, మల్లేష్, వడ్ల సత్యనారాయణ, రంగారెడ్డి ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, దాసరి ప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు ముదిరాజ్, సక్రు నాయక్, మద్దిలేటి బాబురావు, నరసింహ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళన సభకు భారీ వాహనాలతో బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 4(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాజ్యంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ,పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యతిథిగా విచేస్తున్న సందర్భంగా ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యడానికి లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి 40 బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలపై 3వేల మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్,బ్లాక్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు,అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు

## వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

**బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

**బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు**



**చేవెళ్ల జూలై 04(ప్రజా జ్యోతి):** స్వామి వివేకానందుడి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... స్వామి వివేకానందుని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. భారత దేశఖ్యాతిని, సంప్రదాయాలను ప్రపంచదేశాలకు చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని, ఆయన జీవిత చరిత్ర ఆధారంగా చేసుకుని నేటి యువత రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, శర్వా లింగం, పత్తి సత్యనారాయణ, అభిషేక్ రెడ్డి, విట్టలయ్య, బండారి శేఖర్ రెడ్డి, చీర శ్రీనివాస్ యాదవ్, కృష్ణమోహన్, పెద్దోళ్ల దయాకర్, కరుణాకర్ రెడ్డి, రాజు, కరికే సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి



**పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, జులై 04 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ రోడ్డు నంబర్ 4 బి బ్లాక్, 6%జ% బ్లాక్, 15 బి బ్లాక్, గ్రీన్ బెల్ట్ పార్క్ సైడ్ రోడ్డు నంబర్ 14 నుండి 21 వరకు, పాపిరెడ్డి నగర్ సెంటర్ రోడ్డు 14 నుండి 16 వరకు ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో పూర్తి చేయాలని వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యంకు తెలిపారు.

సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్న అధికార సిబ్బందికి కాలనీ వాసులు, కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా అధికార సిబ్బంది ఒకరికి ఒకరు సహకరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వినోద్ కుమార్, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, హనుమంతు, కేశిరెడ్డి నరేందర్ రెడ్డి, అక్కిరెడ్డి దకృష్ణా రెడ్డి, మహేష్, నరసింహ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## నూతన విద్యార్థులకు ఘనంగా అక్షరాభ్యాసం




**దౌల్తాబాద్ జులై 04(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలంలోని గోక ఫసల్వద్ గ్రామంలో ఉన్నటువంటి న్యూ మాస్టర్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో ఘనంగా అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా వచ్చినటువంటి విద్యార్థులకు సరస్వతి పూజ చేసి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొత్తగా తరగతి గదుల్లోకి వచ్చిన విద్యార్థులచే అక్షరాభ్యాసం చేశారు. పూర్వ విద్యార్థులు కొత్తగా వచ్చిన విద్యార్థులకు ఆటపాటలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాజా అరుణ్ కరస్పాండెంట్స్ సతీష్ ముదిరాజ్, నాగరాజ్, కుంద్రు నరసింహులు, ఉపాధ్యాయులు బాస్టిన్, మాణిక్యప్ప, స్రవంతి, కావేరి, నర్మద, కవిత, పల్లవి, శ్వేత, విజయలక్ష్మి, స్వప్న, మాధవి, లలిత, మమత, డేనియల్ పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నేత రావుల శేషగిరి ఘన నివాళులు అర్పించిన కాపు సోదరులు



కుత్బుల్లాపూర్ జులై 4(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రావుల శేషగిరి వంగవీటి మోహన రంగా జన్మదినం సంద ర్భంగా గాజుల రామా రం రోడ్డులో శ్రీకృష్ణదేవరా య కాపు వెల్ఫేర్ అసోసి యేషన్ వారి ఆధ్వర్యంలో జరిగినటు వంటి వంగవీటి మోహన రంగా జన్మదిన వేడుకల్లో పాల్గొని రంగా గారికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షులు ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శి రవికాంత్ , రాంబాబు, రామకృష్ణ, పులి, రవికుమార్, నాగబాబు, నారాయణ, దుర్గ, ఆనంద్ సాయి, సోమరాజు ,గుబ్బల లక్ష్మి నారాయణ యూత్ లీడర్స్ శయన మహేష్, పాలవలస రవి కుమార్ మహేష్ మరియు కాపు సోదరులు రంగా అభిమానులు.

# పింఛన్ల పెంపుపై స్పందించకపోవడం విడ్డూరం



**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**ఆగస్టు 13న వికలాంగుల మహా గర్జనకు సిద్ధం కావాలి**

**పింఛన్ల పెంపు విషయమై ఏ పార్టీకి చిత్తశుద్ధి లేదు**

**అధికార పార్టీని ప్రతిపక్ష పార్టీలు నిలదీయడంలో విఫలం**

**18 నెలలు అవుతున్న పింఛన్ల పెంపు ఊసే లేదు**

యాచారం, జులై 04 (ప్రజాజ్యోతి): ఆగస్టు 13న ఛలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జనకు సిద్ధం కావాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వికలాంగుల భవనంలో శు క్రవారం విహెచ్పీఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిందని ఎన్నికల్లో గెలిచాక 18 నెలలు అవుతున్న పింఛన్ల పెంపు ఊసే లేకపోగా నేటికీ సీఎం రేవంత్ రెడ్డి పింఛన్ల పెంపు విషయంలో స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పక్క రాష్ట్రంలో ఎన్నికలలో హామీ ఇచ్చిన నెల రోజులల్లోనే పింఛన్ లు పెంచి నెలనెలా ఒకటి లోపే సీఎం చంద్రబాబు పింఛన్లు ఇస్తుంటే తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వికలాంగులు అంటే ఎందుకు ఇంత చిన్నచూపు చూస్తుందోనని పింఛనుదారులపట్ల ఉన్న వివక్ష స్పష్టంగా అర్థమవుతుందన్నారు. పింఛన్ల పెంపు విషయమై అధికార పార్టీని ప్రతిపక్ష పార్టీలు నిలదీయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. దీనిని బట్టి పింఛన్ల పెంపు విషయంలో ఏ పార్టీకి చిత్తశుద్ధి కనబడడం లేదని మండిపడ్డారు.

పింఛన్ల పెంపు కోసమే పింఛనుదారులను ఏకం చేసి ఎల్ బి స్టేడియంలో ఆగస్టు 13న లక్షలాది మందితో

వికలాంగుల మహా గర్జన నిర్వహించనున్నట్లు తెలిపారు. చలో హైదరాబాద్ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్యను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**- శంషాబాద్ మండలం కురుమ సంఘం అధ్యక్షుడు జంగయ్య**

**కురుమ సంఘం ఆధ్వర్యంలో శంషాబాద్ లో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు**



రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి) దొడ్డి కొమరయ్యను యువత ఆదర్శంగా తీసుకోవాలని శంషాబాద్ మండలం కురుమ సంఘం అధ్యక్షుడు జంగయ్య పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు శంషాబాద్ మండలం కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఘనంగా నిర్వహించారు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి బుక్తి విముక్తి కోసం పోరాడిన మహానీయుడు దొడ్డి కొమురయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నేటి యువత ఆయన చరిత్రను తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు కర్రె మధుసూదన్, శీలం కృష్ణ, అనిల్ కుమార్, విజయ్ కుమార్, మహేందర్, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది

**ఉద్యోగాలు ఇవ్వమంటే అక్రమ అరెస్టులా.. బిఆర్ఎస్వి**




కూకట్ పల్లి, జులై 04 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వాసు అన్నారు. శుక్రవారం నిరుద్యోగుల కోసం చలో సెక్రటేరియట్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు అరెస్టుల పేరుతో అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ అక్రమ అరెస్టులలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి వరికుప్పల వాసు, దండుగుల శీను, కుత్బుల్లాపూర్ బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు అఖిల్, రమేష్, ఎల్లేష్ రాజ్ లను అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వరికుప్పల వాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 420దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి నిరుద్యోగులను నిండా ముంచిందన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలండర్ ఇస్తా ఒక్క ఏడాదిలోనే లక్ష ఉద్యోగాలు ఇస్తా అని మాయ మాటలు చెప్పి గత ప్రభుత్వం ఇచ్చిన 50వేల ఉద్యోగాల నియామక పత్రాలు ఇచ్చి జబ్బలు సరుసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగ నియామకాలు చెప్పట్టాలని కోరారు.

## కూకట్ పల్లి డివిజన్ నుండి చలో ఎల్ బి స్టేడియం కు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**జెండా ఊపి బస్సులను ప్రారంభించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**



కూకట్ పల్లి, జులై 04 (ప్రజా జ్యోతి) : ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఎల్ బి స్టేడియం లో జరిగే గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశానికి కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ల ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న బస్సులకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, డివిజన్ మహిళా అధ్యక్షురా లు కృష్ణవేణి, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మందుల శివ కుమార్, ప్రగతి నగర్ వన్ ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, పోసాల రాజు, శ్రీకాంత్ రెడ్డి,అరుణ, సులోచన, కృష్ణ, సోఫన్, నాగార్జున, వాసు, మేఘనాథ్, బొట్టు రాజు, బచ్చలి రవి, కొండల్, మహేష్, నరేందర్, తదితరులు సభకు తరలి వెళ్లారు.



# మొయినాబాద్ మండలంలో ప్రభుత్వ భూముల రక్షణకు తక్షణ చర్యలు

**తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్**

**మొదటి దశలో 300 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడేందుకు సిద్ధం**


**కనకమామిడి, తొల్కకట్ట, పెద్ద మంగళారం, అజీజ్ నగర్,చిల్కూర్,హిమాయత్ నగర్ సూరంగల్ గ్రామాల్లో మొదటి విడతలో ఫెన్సింగ్**

**జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డి, ఆర్డీవో చంద్రకళ ఆదేశాలతో రక్షణ చర్యలు**



మొయినాబాద్ జూలై 04 (ప్రజా జ్యోతి ) మండలంలోని కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని మండల తహసీల్దార్ కె గౌతమ్ కుమార్ తెలిపారు. మొదటి దశలో కనకమామిడి, తొల్కకట్ట, పెద్దమంగళారం, అజీజ్ నగర్, హిమాయత్ నగర్, చిల్కూర్,సూరంగల్ తదితర గ్రామాల్లోని సుమారు 300 ఎకరాల్లోని విలువైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు చుట్టూ ఫెన్సింగ్ వేసి సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని,ప్రభుత్వ ఆదేశాలతో గత రెండు నెలలుగా డిప్యూటీ తహసీల్దార్ వినోద్, మండల సర్వేయర్ జలజ,, మండల గిర్దావర్ రోజా,మరియు రాజేష్ తదితరుల బృందం సర్వే పూర్తి చేసి డిజిటల్ మ్యాపులు తయారు చేసి ప్రతిపాదనలు ఉన్నతా ధికారులకు పంపినట్లు తహసీల్దార్ తెలిపారు.జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ్ రెడ్డి, ఆర్డీవో చంద్రకళ గార్ల ఆదేశాలతో ప్రభుత్వ భూముల రక్షణకు ఫెన్సింగ్ వేసి సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను కబ్జాలకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, వాటిని ప్రజా అవసరాల కోసం వినియోగించేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ తెలిపారు.ఈ సందర్భంగా ఈ రోజు కనకమామిడి సర్వే నెం 510 లో జరుగుతున్న ఫెన్సింగ్ పనులను తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్ పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి నాణ్యత విషయంలో తగు సూచనలు చేసారు. తహసీల్దార్ వెంట మండల గిర్దవర్ రాజేష్, రెవెన్యూ సిబ్బంది భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదంగా విద్యుత్ విద్యుత్ తీగలు



చేవెళ్ల జూలై 04(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండలంలోని చన్ వల్లి గ్రామంలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. సర్వే నంబర్ 218లో చిరుమని శ్రీపాదరెడ్డి పంట పొలంలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. చేయి చాచితే అందేలా ఉండడంతో రైతులు పంట పొలంలో పనిచేసేందుకు భయపడుతున్నారు. పొలంలో జనుము పంట సాగు చేస్తున్న రైతులు కొంతకాలానికి పంటకు తగిలితే ప్రమాదం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి విద్యుత్ పోల్స్ లైన్ సరిచేయాలని కోరుతున్నారు.

## ఘనంగా చిన్నారులకు అన్నప్రాసన



చేవెళ్ల జూలై 04(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో అంగన్వాడీ 4 సెంటర్ లో చిన్నారులకు ఘనంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నప్రాసన కార్యక్రమానికి చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు దేవర సమత వెంకటరెడ్డి పాల్గొని పిల్లలకు అన్న ప్రసాన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పసిపిల్లలు, గర్భిణీ స్త్రీలు, పౌష్టికాహారాన్ని ఎక్కువగా తీసుకుని బలంగా ఉండాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లలు ఆరోగ్యానికి పోషణకు ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలకు గుడ్లు పాలు సకాలంలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వినోద సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగను తలపించేలా ఆవిర్భావ వేడుకలు జరపాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్**

**జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



యాచారం, జూలై 04 (ప్రజాజ్యోతి): ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అన్ని గ్రామాల్లో పండుగను తలపించేలా ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేసి విజయం సాధించారన్నారు. ఉద్యమానికి సహకరించిన శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఎస్సీ వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ముందుకు సాగుతామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జోగు కృష్ణ, చింతుల్ల సాయిలు, జోగు అంజయ్య తదితరులున్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్టు తహసీల్దార్ కార్యాలయం ముందు వ్యక్తి అర్ధనగ్న ప్రదర్శన



అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 04 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఓ వ్యక్తి అర్ధనగ్నంగా ఆందోళన చేపట్టాడు. సైదాబాద్ కు చెందిన గిరిధర్ రెడ్డి అనే వ్యక్తి తట్టి అన్నారం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 109,110 లో ఆరు ఎకరాల భూమిని తనకు ఎలాంటి నోటీసులు అందించకుండా నాటి రెవెన్యూ సిబ్బంది బదిలీ చేశారని,రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ అమోయ్ కుమార్ తన భూమిని అక్రమంగా రిజిస్టర్ చేశారని ఆరోపిస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ కోర్టు ఉత్తర్వులు ఉన్న తనకు ఎలాంటి న్యాయం చేయడం లేదని ఆరోపిస్తూ ఆందోళనకు దిగాడు.దీంతో పోలీసులు రంగంలోకి దిగి ఆందోళన చేస్తున్న గిరిధర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ఛలో ఎల్బిస్టేడియం



యాలాల్ జులై 4 (ప్రజా జ్యోతి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సారధ్యంలో ఎల్బీ స్టేడియంలో జరగబోయే బహిరంగ సభకి యాలాల మండలం కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు. రూట్ ఇంచార్జీలు యాలాల మండల్ కాంగ్రెస్ పి ఐ సి సి చైర్మన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి,యాలాల, జక్కపల్లి ముకుందాపూర్ లక్ష్మాపూర్ బెన్నూర్కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా అనునిత్యం పార్టీ విజయానికి పాటుపడడంలో ముందుంటారన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను విజయపథంలో నడిపిస్తామన్నారు. యాలాల మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షుడు అమృతప్ప హనుమంతు ముదిరాజ్ డైరెక్టర్ మొగులప్ప నర్సిరెడ్డి ముకుందాపూర్ సాయిలు మహిపాల్ యాదవ్ బెన్నూర్ రాఘవేంద్ర రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంపిటిసి, జెడ్పిటిసిలు పలువురు పాల్గొన్నారు

# అభివృద్ధిలో భాగంగా ఇల్లు కోల్పోతున్న వారికి ఇళ్ల జాగాల పరిశీలన



**కొడంగల్ జులై 04 ప్రజా జ్యోతి న్యూస్ :**దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఇల్లు కోల్పోతున్న కుటుంబాలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కొడంగల్ శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా కొడంగల్ పట్టణ కేంద్రంలో ఇళ్ళు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే స్థలాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కుటుంబాలకు కేటాయించిన స్థలమును రోడ్డు లేవల్ కు భూమిని చదును చేసి సౌకర్యవంతమైన రోడ్లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ విజయకుమార్ , పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఎల్బిస్టేడియం




**పల్లెగుంట జులై 4 ప్రజా జ్యోతి** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సారధ్యంలో ఎల్బీ స్టేడియంలో జరగబోయే బహిరంగ సభకి ముఖ్యఅతిథిగా మోమిన్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ కమిటీచైర్మన్ వై మహేందర్ రెడ్డి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులు సైదుల్లాపూర్ పల్లెగుంట తండా కేసారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వరంలో వివిధ గ్రామాల నుండి సైదుల్లాపూర్ కేసారం పల్లెగుంట తండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు ఈ సందర్భంగా సైదుల్లాపూర్ వెంకట్ రెడ్డి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా అనునిత్యం పార్టీ విజయానికి పాటుపడడంలో ముందుంటారన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను విజయపథంలో నడిపిస్తామన్నారు. మోమిన్ పెట్ మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సైదుల్లాపూర్. కేసారం. పల్లెగుంట తండా సుభాష్ ఆశప్ప ప్రభాకర్ బుచ్చిరెడ్డి ఆనందం వివిధ గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి



**మోమిన్ పేట్ జులై 4 (ప్రజా జ్యోతి)** రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని వికారాబాద్ జిల్లా డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోమిన్ పేట్ మండల మురంగపల్లి జంక్షన్, అంబేద్కర్ కూడలిలో భద్రతపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి అని అన్నారు. బస్ డ్రైవర్ల, లారీ, వాహనదారుడు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రధాన కూడా లీలలు అప్పుడప్పుడు పోలీసులు బందోబస్తు నిర్వహించాలని సూచించారు.ప్రతీరోజు రోడ్డు నియమ నిబంధ నలు పాటిస్తూ సంవత్సరాంతం ఎలాంటి ప్రమా దాలు జరుగకుండా డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. డ్రైవర్లు. వాహనదారులు సమయపాలన పాటించాలని,



డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లను ఉపయోగించొద్దని, ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. మురంగపల్లి జంక్షన్ లో వికారాబాద్ తాండూరు వెళ్లే దగ్గర ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని అక్కడక్కడ సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. వర్షంకాలంలో వర్షం చలికాలంలో మంచు కారణంగా ఓవర్‌టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. పాల్గొన్నారు. ప్రతి వాహనదారుడు ప్రధాన కూడలిలో ముందుకు చూస్తూ ఇరువైపుల పరిశీలించిన అనంతరమే రోడ్డులను దాటాలని అన్నారు. ఎవరైనా మైనార్లకు వాహనాలు ఇస్తే పట్టుబడితే వారికి జైలు శిక్ష ఉంటుందని అన్నారు. మద్యం నడిపి వాహనాల నడిపితే వారికి జైలు శిక్ష విధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో %ఎఱ% జి వెంకట్.మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి. ఎస్సై అరవింద్. ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్. నాయకుడు మానేయ్య.తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధాంజలి తెలిపే బ్యానర్ ని తీసినందుకు కోపంతో అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం



**పరిగి, జూలై 04 (ప్రజాజ్యోతి) :**వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడు గ్రామంలో గత జూన్ నెల 21 న అంబేద్కర్ విగ్రహానికి ధ్వంసం చేసిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. కుల్కచర్ల పోలీసులు ఈ కేసును ఛేదించి శుక్రవారం పరిగి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో డియస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ..మే నెలలో కుల్కచర్ల మండలం పుట్టపహాడు గ్రామానికి చెందిన హరివర్ధన్ ప్రమాదంలో చనిపోయాడు. అతనికి శ్రద్ధాంజలి కోసం వారి కుటుంబ సభ్యులు ఒక బ్యానర్ ని అంబేద్కర్ విగ్రహము దగ్గర ఏర్పాటు చేశారు. ఆ బ్యానర్ పెట్టి చాలా రోజులైనా ఇంకా తియ్యలేదు. అందువలన పుట్టపహాడు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆ బ్యానర్ ని తీసి పక్కన మడత చేసిపెట్టాడు. తమ్ముడి బ్యానర్ తీసివేసినందుకు కోపం పెంచుకున్న హరివర్దన్ అన్న ఐన సంగ్రనోని బ్రహ్మం అనే వ్యక్తి, బంటు మహేష్, కుమ్మరి సూర్య ప్రకాష్ అలియాస్ సత్యనారాయణ, సంద్రసు రమేష్ అనే తన స్నేహితులతో కలిసి 21 జూన్ అర్ధ రాత్రి ఎవరూ లేని సమయం చూసుకుని అంబేద్కర్ విగ్రహాన్ని బ్రహ్మం అనే వ్యక్తి రాయితో పగలకొట్టగా మిగతా ముగ్గురు ఎవరైనా వస్తే చెప్పడానికి సహాయం చేసి అందరూ కలిసి ఈ నేరానికి పాల్పడ్డారని వెల్లడించారు. నిందితులను అదుపులోకి తీసుకుని వివిధ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా డియస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా విగ్రహముల దగ్గర, ప్రధాన కూడలి దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని తొందరగా గుర్తించవచ్చు అని, ఇటువంటి పరిస్థితుల్లో అనుకూలంగా ఉండి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా వుంటాయని అన్నారు.

# గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్.



**మోమిన్ పేట్ జులై 4 (ప్రజా జ్యోతి )**గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బందితోహా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి సమస్య, వీధిలైట్లు, శానిటేషన్, పిచ్చి మొక్కల తొలగింపు, వంటి పనులపై దృష్టి సారించాలన్నారు గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు, రెవెన్యూ సిబ్బందికి సూచించారు. గ్రామాలలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఆయా గ్రామాల కార్యదర్శిలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

